# గడప గడపకూ బీఆర్ఎస్

## ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో జోరుగా అభ్యర్థుల ప్రచారం

- కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థన
- ఇంటింటికీ వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు
- గ్రామాల్లో బ్రహ్మరథం పడుతున్న జనం
- పెరుగుతున్న చేరికలు, మద్దతు

**ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో** శనివారం బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగింది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు, బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ అభ్యర్థి ఎమ్మెల్యే జోగు రామన్న జైనథ్ మండలం కంట, మాకోడ, పిప్పల్‌గావ్, తరోడ, పూసాయి, డొల్లార, హంసీపూర్, మాండగడ, కమాయి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారంతో పాటు పొలాల్లో రైతుల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. బోథ్ మండలం కైర్‌తట్వా, పట్నాపూర్, కంటెగాం, నక్కలవాడ, నిగినిలో బోథ్ అభ్యర్థి అనిల్‌జాదవ్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ తనను ఆశీర్వదించాలని కోరారు. నిర్మల్ జిల్లా సోన్ మండలంలో నిర్మల్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, తానూర్ మండలంలోని గ్రామాల్లో ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి ప్రచారం చేశారు. ఖానాపూర్‌లో అభ్యర్థి జాన్సన్ నాయక్ సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

*-ఆదిలాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*



జైనథ్ మండలం పిప్పల్‌గాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న



బోథ్: మర్లపెల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న అభ్యర్థి అనిల్ జాదవ్




సోన్: జాఫ్రాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



ఖానాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశమైన ఉమ్మడి అదిలాబాద్ నాయకులు



తాంసి: కప్పర్ల ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ తాటిపల్లి రాజు, బీఆర్ఎస్ నాయకులు



తానూర్: నందగావ్ గ్రామంలో రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



భీంపూర్: వడ్‌గాంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ , ఎన్నికల ప్రచార ఇన్‌చార్జి జీ నగేశ్



జైనథ్ సమీపంలోని పొలాల్లో రైతులను కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న



కడెం: పెద్దబెల్లాల్‌లో ప్రచారం చేస్తున్న మహిళా నాయకురాళ్లు



ఉట్నూర్ రూరల్: లక్కారంలో బీడీలు చేస్తూ ప్రచారంలో పాల్గొన్న మహిళలు



భైంసా: ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు